



ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకుతున్న యాదవ సంఘం సభ్యులు, గంభీరావుపేట: మల్లుపల్లిలో కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ విజయ, కొత్తపల్లిలో కేటీఆర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎంపీపీ కరుణ

# సబ్బండవర్గాల సంక్షేమానికి కృషి

- మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా చేయాలి
- అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం





ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్‌లో బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకుతున్న గౌడసంఘం సభ్యులు, సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సంజీవయ్యనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నేత బొల్లి రామ్మోహన్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 17: సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన 50 మంది యాదవ సంఘం యువకులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు ఓటేసీ కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలని, కారుగుర్తుకు ఓటేసి కేటీఆర్‌న్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నాయకులు పందిల్ల పరశురాములు, ఎడ్ల సందీప్, దొనుకుల కళ్యాణ్, ఎడ్ల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### అభివృద్ధి ప్రదాతకు అండగా నిలుద్దాం

గంభీరావుపేట, నవంబర్ 17: తొమ్మిదిన్నరేళ్లలో గ్రామాల రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేసిన మంత్రి కేటీఆర్‌కు ప్రతి ఒక్కరం అండగా నిలుద్దామని ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. కొత్తపల్లి, మల్లుపల్లి గ్రామాల్లో కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ, జడ్పీటీసీ పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, కొత్త మ్యానిఫెస్టోను వివరిస్తూ వారు ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డి ఎల్లవ్వ, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, జంగంపల్లి శేఖర్‌గౌడ్, ఎడబోయిన రత్నాకర్, ఓరుగంటి నర్సింహులు, గొడుగు దేవయ్య, వెంకటేశ్‌గౌడ్, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 17: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. వెంకటాపూర్‌లో గౌడ సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌కు మద్దతు పలికారు. తిమ్మాపూర్‌లో కేటీఆర్‌కు భారీ మెజార్టీని అందించాలని కోరారు. దుమాలలో యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కే తమ మద్దతు అంటూ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, సెస్ మాజీ చైర్మన్ కుంబాల మల్లారెడ్డి, నాయకులు అందె సుభాష్, గుండారపు కృష్ణారెడ్డి,నర్సింహారెడ్డి, తిరుపతిబాబు, పులి రమేశ్, మేడిశెట్టి మల్లేశం, పిల్లి కిషన్ ఉన్నారు.

### విలీన గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 17: సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాలైన రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మ్యానిఫెస్టో పత్రాలను అందించి ప్రచారం చేశారు. ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్యయాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, బీఆర్‌ఎస్ నేతలు గంధ్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, బూర నరేశ్‌కుమార్, గుగ్గిల్ల అజయ్, బూర తిరుపతి, నర్మేట ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్‌రెడ్డి ఉన్నారు.



వీర్నపల్లి: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న జడ్పీటీసీ కళావతి, యువకులు

### బీడీ కార్మికులకు అండగా కేసీఆర్ సర్కార్

స్వరాష్ట్రంలో బీడీ కార్మికులకు అండగా నిలిచింది సీఎం కేసీఆర్ అని, బీడీ పరిశ్రమను దెబ్బతీసిన కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీడీ కార్మికులతో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. బీడీ పరిశ్రమను దెబ్బతీసే విధంగా బీడీ కట్టలపై పుర్రె ఎముకలు, డేంజర్ గుర్తులు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఆంక్షలు కార్మికుల జీవనోపాధిపై ప్రభావం చూపిందన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమపై జీఎస్టీ విధించడంతో లక్షలాది మంది బీడీ కార్మికులు రోడ్డు పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే టేకేదారులు, బీడీకార్మికుల స్థితిగతులు తెలుసుకుని రూ.2016 జీవనభృతి అందిస్తున్నారన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే పీఎఫ్ కలిగిన కార్మికులకు జీవన భృతి రూ.3016 అందిస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఉండి, మంత్రికేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వంగపల్లి మల్లేశం, నాంపల్లి, సంజీవ్, చౌటపల్లి కుమార్, కనకయ్య, శేఖర్, పద్మ, సునీత, రమ ఉన్నారు.

### కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస కోరారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టో పత్రాలను ఇంటింటా పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ నేతలు ప్రత్యేక టీంలుగా ఏర్పడి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, పడిగెల రాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, విజేందర్‌రెడ్డి, చందు, సద్ద రోజా, సాహెదా బేగం, నస్రీన్, ఉమాశంకర్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రరావు, తాండ్ర రవీందర్‌రావు, బొబ్బల మల్లేశం, మీసాల కృష్ణ ఉన్నారు.

### పేదల పెన్నిధి సీఎం కేసీఆర్


ముస్తాబాద్, నవంబర్ 17: పేదల పెన్నిధి సీఎం కేసీఆర్ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ జనగామ శరత్‌రావు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు ఓటర్లను కోరారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి రామన్నకు ప్రజలు అండగా ఉండాలని, మరింత అభివృద్ధి జరుగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పూర్ణచందర్‌రావు ('చందు) సహకార సంఘం అధ్యక్షులు తన్నీరు బాపురావు, రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, జెల్ల వెంకటస్వామి, చిట్నేని అంజన్‌రావు, సీహెచ్ నర్సింగరావు, చీటి జితేందర్‌రావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌రావు, చెవుల మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల అంజయ్య మట్టరాణి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి పాల్గొన్నారు.

### రామన్నకు భారీ మెజార్టీని అందిస్తాం


సిరిసిల్ల టౌన్, నవంబర్ 17: సిరిసిల్ల ఎమ్మెల్యేగా రామన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్‌ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రచారంలో పాల్గొన్నారు. సంజీవయ్యనగర్‌లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు అకుల కృష్ణ, దిడ్డి మాధవితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. ఆయా వార్డుల్లో ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ వార్డుల ఇంచార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆదరించండి

వీర్నపల్లి, నవంబర్17: రాష్ట్రంలో అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని జడ్పీటీసీ గుగులోత్ కళావతి పేర్కొన్నారు. మండలకేంద్రంలో కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ యువకులు బైక్ ర్యాలీ నిర్వహించగా, ఆమె ప్రారంభించి మాట్లాడారు. మంత్రి కేటీఆర్ వీర్నపల్లిని మండలంగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, సర్పంచ్ పాటి దినకర్, ఉపసర్పంచ్ బోయిని రవి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు కమటం నాగరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, ఏఎంసీ వైస్ చైర్మన్ భూక్యా తులసీరాం, నేతలు శ్రీరాం నాయక్, సంతోష్, రాకేశ్, పృథ్వీరాజ్, రాజు, దేవేందర్ ఉన్నారు.



ముస్తాబాద్: చిరు వ్యాపారులతో ముచ్చటిస్తున్న ఎంపీపీ జనగామ శరత్‌రావు


సిరిసిల్ల రూరల్: 8వ వార్డులో ప్రచారం చేస్తున్న విండో చైర్మన్ జీల కిషన్, నేతలు, తంగళ్లపల్లిలో మాట్లాడుతున్న బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్; ప్రచారం చేస్తున్న ఎంపీపీ పడిగెల మానస, నాయకులు



ముస్తాబాద్: ఆవునూర్‌లో బీఆర్‌ఎస్ నేతలతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య